



కథా నిలయం శ్రీకాకుళం

# యమగండం

మల్లీశ్వరి

ఆ రోజు వుదయాన్నే రాజారామ్ యమలోకానికి ప్రయాణమయ్యాడు. అతనిలో ఎలాంటి వుద్వేగమూ లేదు. గమ్యం పట్ల స్పష్టతతో నిశ్చింతగా వున్నాడు. తనకు లభించబోయే కొత్త లోకపు జీవితం గురించిన ఆలోచనలు నీళ్ళలోని పిల్ల చేపల్లా తుళ్ళితుళ్ళి పడుతున్నాయి. కాసేపటికి తన వెన్నంటి ఎవరో వస్తున్నట్లు అన్పించి తిరిగి చూశాడు. ఓ విభిన్నమయిన ఆకారం...

రాజారామ్‌లో ఆశ్చర్యం... దానివంక పరిశీలనగా చూశాడు. ఆ ఆకారం స్త్రీలా వుంది, పురుషుడిలా వుంది. బాల్య, యవ్వన, వృద్ధాప్యాల కలగలుపుతో వింతగా వుంది. తెల్లని, నల్లని, మధ్యస్థపు వర్ణాలతో తన శరీరానికి అందాన్ని అద్దుకుంది. ఆ మొహంలో, శరీరపు కదలికల్లో సంతోషం, దుఃఖం, హాస్యం, కరుణ లాంటి నవరసాలూ అలవోకగా ప్రదర్శితమవుతున్నాయి.

గుర్తు పట్టాడు రాజారామ్. చప్పున దానిని ఆలింగనం చేసుకున్నాడు. ప్రేమగా అతని వీపు నిమిరింది ఆ ఆకారం.

రాజారామ్ కళ్ళు కృతజ్ఞతతో తడయ్యాయి.

"మిత్రమా! నేను పుట్టిన దగ్గరనుంచీ నాతో వున్నావు. కష్టసుఖాల్లో అండగా నిలబడ్డావు. ఏ దశలోనూ నన్ను వీడిపోలేదు. ఇకిపుడు నా చిట్టచివరి గమ్యానికి నన్ను చేర్చడానికి కూడా నాతో వస్తున్నావు..." ఆపై మాటలు రానట్లు మూగవోయాడు రాజారామ్.

చిరునవ్వుతో అతని ప్రశంసలను స్వీకరించి అతని సమస్తాన్నీ కరుణార్ద్ర దృష్టితో చూసింది ఆ ఆకారం.

అంతే!... రాజారామ్‌లో అనిర్వచనీయమయిన సౌందర్యమేదో వెల్లువెత్తసాగింది. మొహమంతా సాత్విక, రాజస భావాలతో తళతళలాడుతోంది. అతని శరీరమంతా వెలుగు పొరలు- పొరలుగా పేరుకుంది.

"పరిపూర్ణమయిన మనిషివి నువ్వు... ఎంత అద్భుతంగా వున్నావు!! నీకు ఎదురులేదు. పద...." ఆరాధనగా అంది ఆ ఆకారం.

పులకించిపోయాడు రాజారామ్. ఇద్దరూ కలిసి యముని రాజ్యంలోకి ప్రవేశించారు. నిమిషాలూ, గంటలూ లాంటి అంకెలతో నిమిత్తం లేని కాలం పరుగుల్ని అక్కడ కాసేపు గమనించారు. చివరికి యముని కొలువు నుంచి రాజారామ్‌కి పిలుపొచ్చింది. మిత్రునివంక కాసింత తొట్రుపాటుతో చూశాడు రాజారామ్.

"నీతోనే వుంటానన్నానుగా పద...." సానునయంగా అతని చేతిని నిమిరి అంది ఆ ఆకారం.

ఇద్దరూ యముని కొలువులోకి ప్రవేశించారు. సింహాసనంపై యమధర్మరాజు దర్పంగా కూర్చున్నాడు. కొంచెం దూరంలో ఓ బుల్లి కుర్చీలో చిత్రగుప్తుడు కూర్చుని చిట్టా తిరగేస్తున్నాడు.

రాజారామ్‌లోని వెలుగుపొరల్ని చూడగానే యముడికీ, చిత్రగుప్తుడికీ కళ్ళు జిగేల్‌మన్నాయి. చిత్రగుప్తుడు చిట్టా గబగబా తిరగేసి

"ఈ మానవుడి చిట్టాలో అన్నీ పుణ్యాలే ప్రభూ!...." అబ్బురంగా అన్నాడు. "నరకంలో చిన్న శిక్షని కూడా అనుభవించకుండా సరాసరి స్వర్గానికి వెళ్ళబోతున్నావు. నీ సుగుణాల్ని వినాలని కోరికగా వుంది" రాజారామ్‌ని హత్తుకుని వున్న వెలుగుపొరల్ని ఆసక్తిగా గమనిస్తూ అన్నాడు యముడు.

వినయంగా సిగ్గుపడ్డాడు రాజారామ్.

"నేను చెపుతాను యమధర్మరాజా...." అప్పటివరకూ రాజారామ్‌ని వెనకుండి నడిపించిన ఆకారం ముందుకొచ్చి అంది. కానివ్వమన్నాడు యముడు.

"ఈ రాజారామ్ గొప్ప ప్రేమికుడు. తనచుట్టూ ప్రపంచాన్ని ప్రేమమయం చేయడానికి కృషి చేశాడు. ప్రేమ మూలాల్లోకి వెళ్ళి కొత్త లోతుల్ని కనుగొన్నాడు. ఎంతోమంది ప్రేమికుల్ని కలిపాడు. గొప్ప ప్రేమకి చిరునామా రాజారామ్...." ఆ ఆకారం చెపుతుండగా అకస్మాత్తుగా సభలో కలకలం. సభికులంతా వురుకులు పరుగులు తీస్తూ ఎత్తు ప్రదేశాల మీదకెక్కి కాళ్ళు పైన పెట్టుకుని కూర్చున్నారు.

ఏవయిందో అర్థంకాక అటూ యిటూ చూశాడు యముడు. అపుడు కన్పించింది అతనికి.... శరవేగంతో మెలికలు తిరుగుతూ ఫూత్కారం చేస్తూ వస్తున్న నల్లని త్రాచు. దాని వుగ్ర స్వరూపానికి ఒక్క క్షణం కంపించాడు యముడు. ఆ సర్పం సరాసరి రాజారామ్ ముందుకి వచ్చి తోక మీద లేచి "యితను మనిషి కాదు..." బుసకొట్టింది.

ఉలిక్కిపడ్డారంతా... గుసగుసలు పోయారు. 'పరిపూర్ణ మానవత్వంతో వెలుగులు చిమ్ముతున్న రాజారామ్ మనిషి కాదా?... మరెవరు?'

"ఎవరు నువ్వు? ఏం కావాలి? "యముడు దయగా అడిగాడు.

పాము ఎత్తిన పడగను కాస్త దింపి-

"యమధర్మరాజా! మీరంతా అనుకుంటున్నట్లు యితను మనిషి కాదు...." మళ్ళీ ఆందోళనగా అంది.

రాజారామ్‌ని నిలువెల్లా పరిశీలించాడు యముడు. మచ్చలేని సుగుణాలతో ధగధగా మెరిసిపోతున్నాడు.

"నువ్వెవరివి? నీకూ యితనికి సంబంధమేంటి?..." యముడు పాముని అడిగాడు. పాము నేల మీద చుట్టలు చుట్టుకుని సర్దుకు కూర్చుంది.

"ఒకపుడు నేనూ ఈ రాజారామ్ ప్రేమికులం. మాది ఎంత గాఢమయిన ప్రేమంటే ప్రపంచాన్నంతా ఎడంకాలితో పక్కకి తోసి మాదయిన ప్రేమ ప్రపంచాన్ని సృష్టించుకున్నాం.

ఇద్దరం కలిసినపుడు సాయంత్రం, వేగంగా మాటల కుబుసాల్ని జారవిడిచేది. రాత్రి మిలమిల్లాడుతూ నగ్నమయ్యేది. ప్రేమంటే 'వున్నదంతా యిచ్చి సంతోషపెట్టడమే' ననుకునే నేను నా తనూ సుగంధాల్ని అతని హృదయంలోకి పరిమళింపజేయాలనుకున్నాను.

అతని అనుమానపు మాటల ఈటెలు నా హృదయంలోకి లోతుగా దిగబడ్డాక కానీ నాకు విషయం అర్థం కాలేదు. రాజారామ్ కేవలం ప్రేమించగలడు. అంతే... ప్రేమలో యిచ్చిపుచ్చుకోవాల్సిన స్వేచ్ఛ మీద అతనికి అవగాహన లేదు. రాజారామ్ దృష్టిలో మా ప్రేమకి శరీరం ప్రాతిపదిక. ఆ శరీరాన్ని నియంత్రించడం ఒక బాధ్యత.

నా ప్రతి కదలిక మీదా అతని అనుమానాల్ని నేను ప్రశ్నించేసరికి "నీ మీద నమ్మకం లేక కాదు. ప్రపంచం చాలా చెడ్డది" అనేవాడు. ప్రపంచాన్ని ప్రేమించలేనివాడు మనిషి కాదని నిర్ణయించుకున్నాను.

ఎన్ని వంటరి రాత్రులు భగ్నప్రేమతో కుమిలిపోయాను!!

విచ్చుకుని చుక్కల లోకంలో విహరించాల్సిన హృదయానికి మోకాళ్ళతో పూసులాడే శిక్షని ఎలా విధించగలిగాను!!



అయినా యింకా ఎన్నో వెలుగుపొరలు అతన్ని చుట్టుకునే వున్నాయి. యముడు రాజారామ్ వంక ప్రశ్నార్థకంగా చూశాడు. అతను మాటలకి తడుముకుంటుండగా రాజారామ్‌ని వెనక్కి నెట్టి పక్కనున్న ఆకారం ముందుకొచ్చింది. "రాజారామ్ దయాస్వభావుడు. సమాజానికి ఎంతో సేవ చేశాడు. ఎన్నో స్వచ్ఛంద సంస్థల్ని స్థాపించి అనాథల్నీ, వృద్ధుల్నీ ఆదుకున్నాడు. యింత సేవాగుణం వున్నవాడు మనిషి కాదా?..."

నా జీవితంలోని ఎన్నో పున్నములను హత్య చేసిన రాజారామ్‌కి నరకలోక శిక్ష విధించాలి. యితను మనిషి కాదని అందరూ గుర్తించాలి" అణిచిపెట్టిందేదో బలంగా తోసుకు వచ్చినట్లు సర్రున పడగ విప్పి బుసకొట్టింది పాము.

సభ నివ్వెరపోయింది. యముడు సర్పం వంక జాలిగా చూవాడు. రాజారామ్‌ని చుట్టుకొన్న ఓ వెలుగు పొర పాదరసంలా నేలజారి ఖండ ఖండాలుగా మారి చివరికి రూపం లేకుండా నశించిపోయింది.

అయినా యింకా ఎన్నో వెలుగుపొరలు అతన్ని చుట్టుకునే వున్నాయి. యముడు రాజారామ్ వంక ప్రశ్నార్థకంగా చూశాడు. అతను మాటలకి తడుముకుంటుండగా రాజారామ్‌ని వెనక్కి నెట్టి పక్కనున్న ఆకారం ముందుకొచ్చింది.

"రాజారామ్ దయాస్వభావుడు. సమాజానికి ఎంతో సేవ చేశాడు. ఎన్నో స్వచ్ఛంద సంస్థల్ని స్థాపించి అనాథల్నీ, వృద్ధుల్నీ ఆదుకున్నాడు. యింత సేవాగుణం వున్నవాడు మనిషి కాదా?..." ఆ ఆకారం చెపుతుండగా- ఓ గాడిద సభలోకి వస్తూ "రాజారామ్ మనిషి కానే కాదు..." కోపంగా అంది.

గాడిద కోపాన్ని చూసి సభలోని వాళ్ళంతా హేళనగా నవ్వారు. గాడిద అలవాటయిన నిర్లిప్తతతో, గుండెల్లోంచి యింకా దిగని బరువుని మోస్తూ రాజారామ్ ముందుకి వచ్చి నిల్చుని

"నువ్వు మనిషివా?....." అంది. ఎప్పటినుంచి అడగాలనుకున్న ప్రశ్నే యిన్నాళ్ళకి వచ్చిన అవకాశంతో కసిగా ఓండ్ర పెట్టింది.

అందరూ ఆశ్చర్యం నుంచి తేరుకునేలోపే యముడితో తన గోడు వెళ్ళబోసుకోసాగింది.

"రాజారామ్ గొప్ప సమాజ సేవకుడే. ఆ సేవలో తన యింటిని భాగంగా చూడకపోవడమే విచిత్రం. యిల్లు అతనికి ఒక విశ్రాంతి కేంద్రం. అక్కడ నేనతనికి సహచరిని కాదు. ఒక సేవకురాలిని. పెళ్ళికి ముందు ప్రపంచం ఎంత పెద్దదో తెలుసు నాకు. అదే నాకు పెళ్ళయ్యాక ప్రపంచం ఎంత చిన్నదో కూడా అర్థమయింది. రాజారామ్ సమాజ సేవతో ఎంతో ఎదిగిపోతుంటే నేను యింటిచాకిరీతో కుదించబడ్డాను. నన్ను మనిషిలా కాక పనిచేసే యంత్రంలా చూసిన ఈ రాజారామ్ మనిషి కాదు... యితను నరకానికే పోవాలి...." భారంగా అంది గాడిద.

యముడు సానుభూతిగా గాడిదవంక చూసి రాజారామ్ వైపు చూపు మళ్ళించాడు. అతని శరీరం కొంత కాంతిహీనమయినట్లు అన్పించింది.

రాజారామ్ పక్కనున్న ఆకారం మళ్ళీ అందుకుంది.

"యితను ఎంతో సమర్థుడు. తన వుద్యోగ జీవితంలో ఎంతో మానవత్వాన్ని ప్రదర్శించాడు. తనకింది వుద్యోగుల్ని సొంతవాళ్ళలా చూసుకునేవాడు. ఏ రోజూ అధికార దర్పాన్ని ప్రదర్శించలేదు...." యిక ఈ సుగుణాలకి తిరుగు లేదన్నట్లు గర్వంగా చూసింది.

యముడు తీర్పు చెప్పబోయేంతలో తత్తరపడుతూ ఓ లేడి సభలోకి వచ్చింది. అందమయిన దాని కళ్ళు చంచలంగా, బెదురుగా అటూ, యిటూ చూస్తున్నాయి. ఒకడుగు ముందుకీ, మరొకడుగు వెనక్కీ వేస్తూ వున్నచోటనే వుంటోంది తప్ప ముందుకు వెళ్ళడం లేదు.

లేడిని చూసి అంతా ముచ్చట పడ్డారు. యముడు సాదరంగా పిలిచి "ఏవయినా చెపుతావా?" అనడిగాడు. లేడి మొహమాటపడుతూ తలూపింది. అందరూ దానివంక ఆసక్తిగా చూడసాగారు.

లేడి కళ్ళు వాల్చుకుని మెల్లగా-

"ఈ రాజారామ్ మనిషి కాదు..," అంది.

ఇలాంటిదేదో వూహించిన యముడు నిట్టూర్చాడు. లేడి చెప్పసాగింది.

"నేను వుద్యోగంలో చేరిన కొత్తల్లో చాలా చురుకుగా ఏ పనయినా చెయ్యగల ఆత్మవిశ్వాసంతో వుండేదాన్ని. కాలం గడిచేకొద్దీ నేను కేవలం 'ఆడపనులు' మాత్రమే చెయ్యగలిగే వుద్యోగిగా మారాను. ఈ మార్పుకంతటికీ కారణం రాజారామ్ నాపై అధికారిగా వుండటమే.

నేను ఏదయినా కష్టమయిన పని చెయ్యడానికి ముందుకొచ్చినపుడు "ఆడదానివి నీకెందుకు ప్రమాదకరమయిన పనులు?..." అనేవాడు.

వుద్యోగానికి సంబంధించిన బయట పనులకి వెళ్ళబోతే "మగరాయుడిలా నీకెందుకమ్మా తిరుగుళ్ళు... ఎవరినయినా పంపిస్తాలే...." అనేవాడు. ఈ ప్రవర్తనని మిగతావాళ్ళు అతని ఔదార్యానికి చిహ్నంగా భావించారు. కానీ రోజుకి పదిసార్లు 'నువ్వు ఆడదానివి' అన్పించుకుంటూ బలవంతంగా అంటగట్టబడిన లక్షణాలతో ఎన్ని బాధలు పడ్డానో, నా వ్యక్తిత్వం ఎలా 'ఆడతనానికి' పరిమితమయి బెదిరిపోయిందో ఎవరికి తెలుసు?

నన్ను మనిషిని కాకుండా 'ఆడదానిగా' చేసి యితను నరకానికి

పోవాలి...." అంటూ లేడి తన కళ్ళను రాజారామ్ మీద స్థిరంగా నిలిపి సూటిగా చూసింది.

ఆ కళ్ళ తీవ్రతకు రాజారామ్‌ని హత్తుకుని వున్న మరో వెలుగు పొర కరిగి నీరయి పొగలు గక్కుతూ ఆవిరయింది.

రాజారామ్ తన పక్కనున్న ఆకారంతో...

"మిత్రమా... నాపై ఎలాంటి ఆరోపణలో చూడు...." గాయపడిన హృదయంతో అన్నాడు. ఆ ఆకారం చిరునవ్వుతో అతన్ని ఓదార్చి

"యమధర్మరాజా! ......ఈ రాజారామ్ తన బిడ్డల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడ్డాడు. వాళ్ళని గుండెల్లో పెట్టుకుని పెంచాడు. వాళ్ళతో స్నేహితుడిలా మెలిగాడు. పిల్లల బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించాడు. యితన్ని మనిషిగా గుర్తించడానికి యింతకన్నా ఏం కావాలి?..." అంది ఆ ఆకారం.

యముడు సాభిప్రాయంగా తలూపి దిక్కులు చూశాడు. దూరంగా ఓ కుందేలుపిల్ల మెల్లగా అడుగులో అడుగు వేస్తూ వస్తోంది. దాని వాలకాన్ని అందరూ విచిత్రంగా చూశారు. అది రాజారామ్ దగ్గరకి వెళ్ళి

"ఈయన మా నాన్న. మా కుటుంబానికి రాజు..." అంది.

రాజారామ్ అందరివంకా సంబరంగా చూసి "నా కూతురు..." గర్వంగా అన్నాడు.

కుందేలు మెల్లగా యమునివైపు తిరిగి రాజారామ్‌ని చూపిస్తూ "ఈయన రాజే కానీ మనిషి కాదు..." అంది. తెల్లబోయాడు రాజారామ్.

కుందేలు చెప్పడం మొదలుపెట్టింది.

"నేను చదువుకునేచోట నన్నెవరో ప్రేమిస్తున్నారని చెప్పి నన్ను బలవంతంగా కళాశాల మార్పించావు నాన్నా! అవుని వదిలివెళ్ళే లేగలా నేనెంత బెంగటిల్లుతున్నానో నీకెంత చెప్పినా అర్థం కాలేదు. నాకిష్టమయిన తరగతి గదులూ, నన్నెంతో ప్రోత్సహించే మా వుపాధ్యాయులూ కళాశాల ముందున్న పచ్చని చెట్లూ నీ నిర్దయంతో చిన్నబోయాయి. నీ రాజ్యంలో నేనో చిన్న ప్రాణిని. ఆకలితో నువ్వు తీసుకునే నిర్ణయాల నుంచి తెలివిగా తప్పించుకోవడమూ నాకు చేతకాలేదు..." కన్నీళ్ళతో అంది కుందేలు.

అందరి హృదయాలూ బరువెక్కాయి. కుందేటి కన్నీటి ప్రవాహం రాజారామ్‌ని ముంచెత్తింది. మరొక వెలుగుపొర ఆ నీటిలో కరిగిపోయింది.

రాజారామ్ చప్పున తనని తాను చూసుకున్నాడు. యింకా అఖండమైన వెలుగుపొరలు చుట్టుకునే వున్నాయి. ధైర్యంగా మిత్రునివంక చూశాడు. ఆ ఆకారం రాజారామ్‌కి అభయహస్తం చూపి యముని వైపు తిరిగి

"యమధర్మరాజా! ...ఈ రాజారామ్ మనిషి అని నిరూపించే మరొక్క అవకాశం నా దగ్గర వుంది. యితను తన తల్లిదండ్రులను గౌరవించి అభిమానించాడు. చిన్నతనంలో తండ్రి మరణించినా తట్టుకుని తల్లిని సేవించాడు. ఆమె మరణించేవరకూ శ్రద్ధగా పూజించాడు. తల్లిదండ్రులను యింతగా ఆదరించిన పుత్రుడు స్వర్గానికే వెళ్ళాలి" అంది.

ఇంతలో సభికులంతా బిలబిల్లాడుతూ గౌరవంగా లేచి నిల్చుని చీలి దారి యిచ్చారు. వారి మధ్య నుంచి పాలముద్దలా నడిచి వస్తోంది గోమాత.

రాజారామ్ ఒళ్ళు పులకించిపోయింది. గోమాతకి నమస్కరించాడు. గోవు ఆప్యాయంగా రాజారామ్ శరీరాన్ని నిమిరింది. యిక 'రాజారామ్‌కి స్వర్గలోక ప్రాప్తి తథ్యం' అనుకున్నారంతా.

గోమాత చాలాసేపు మూగగా నిలబడింది. చివరికి తేరుకుని "యమధర్మరాజా! నేను కొడుకుని కన్నాను తప్ప మనిషిని కనలేదు. నా బిడ్డయిన ఈ రాజారామ్ మనిషి కాదు..." రోదించింది గోమాత.

సభికులు నమ్మలేనట్లు చూశారు.

"నా కొడుకు నన్ను బాగా చూసుకున్నాడు. తనకి వయసొచ్చి జీవితంలో స్థిరపడ్డాక నేను కోరినవన్నీ క్షణాల మీద అమర్చి పెట్టాడు. ఒక్కటి తప్ప..." నిట్టూర్చింది గోవు.

సభికులంతా ఏమయివుంటుందా? అని గుసగుసలాడుకోసాగారు.

"చిన్నప్పుడే భర్త చనిపోతే మోడులా బతికాను. కొడుకుని పెంచి ప్రయోజకుడిని చేశాను. అతను సంపూర్ణ జీవితాన్ని అనుభవించడం చూసి సంతోషించాను.

అలాంటి సమయంలో నా వంటరి జీవితంలోకి ఓ 'తోడు' నేనొస్తానని ముందుకొచ్చింది. ఆమ్వానించడానికి సిద్ధపడ్డాను. నా జీవన పటంముందు వాడిపోయిన పూలని తొలగించి కొత్తపూలు జల్లుకోవాలనుకున్నాను.

చిత్రంగా నా బిడ్డ అంగీకరించలేదు. నేనాపని చేస్తే నాకు శాశ్వతంగా దూరమవుతానన్నాడు. నా జీవనకాంక్ష నా బిడ్డకి పరువు తక్కువగా తోచింది. వడలిన శరీరం, వాడిన హృదయపు జోడు దుఃఖాలను మోస్తూ జీవితాంతం మోడులా బతికాను.

వట్టిపోయిన నా జీవితంలో పరిమళించబోయిన సుగంధాలను నియంత్రించిన కఠినుడు ఈ రాజారామ్" క్రోధంగా అరిచింది గోవు.

మిగతా నాలుగు ప్రాణులూ గొంతు కలిపాయి. ఆ అయిదు స్వరాలూ ఏకమయి ఒక ప్రచండ ఘోషని సృష్టించాయి.

సభలోని వాళ్ళంతా ఏం జరగబోతోందో తెలియని ఆందోళనతో వూపిరి బిగబట్టి చూస్తున్నారు.

ఆ ధ్వని తరంగాలు మహోద్వేగంతో రాజారామ్‌ని చుట్టుముట్టాయి. వెనువెంటనే అతనిచుట్టూ పేరుకుని వున్న వెలుగు పొరలన్నీ భళ్ళున పగిలిపోయాయి.

రాజారామ్ ఒళ్ళు పులకించిపోయింది. గోమాతకి నమస్కరించాడు. గోవు ఆప్యాయంగా రాజారామ్ శరీరాన్ని నిమిరింది. యిక 'రాజారామ్‌కి స్వర్గలోక ప్రాప్తి తథ్యం' అనుకున్నారంతా.
గోమాత చాలాసేపు మూగగా నిలబడింది. చివరికి తేరుకుని "యమధర్మరాజా! నేను కొడుకుని కన్నాను తప్ప మనిషిని కనలేదు. నా బిడ్డయిన ఈ రాజారామ్ మనిషి కాదు..." రోదించింది గోమాత.

ఆ శిథిలాల మధ్య రాజారామ్...

ఇపుడు...

నగ్నంగా...

వికృతంగా...

ఓ బలిసిన వరాహ రూపంలో...

ఆ అయిదు ప్రాణులూ సత్యాన్ని నిరూపించిన సంతృప్తితో యముని వైపు చూసి

"యమధర్మరాజా.... యిపుడు తీర్పు చెప్పండి. ఈ రాజారామ్ వెళ్ళాల్సింది స్వర్గానికా? నరకానికా?..." అన్నాయి.

సింహాసనం మీద గంభీరంగా కూర్చున్న యముడు కాసేపు ఆలోచనాముద్ర వహించాడు. చివరికి లేచి నిలబడి సభంతా కలయజూసి-

"నిర్దేశించిన స్వభావాల్లో ఒదగకుండా తమకి అసహజ లక్షణమైన వుగ్ర స్వరూపాన్ని ప్రదర్శిస్తూ లోకాన్ని భయకంపితులను చేయడానికి ప్రయత్నిస్తున్న ఈ అయిదు ప్రాణులకీ 'దండ సూకర'మనే నరకలోక శిక్ష విధిస్తున్నాను....." అని చెప్పి లేచి వడివడిగా సభని వీడి వెళ్ళిపోసాగాడు.

నివ్వెరపోయిన అయిదు ప్రాణులూ గుమిగూడాయి కలిసి చూపు సారించాయి.

వెనుదిరిగి వెళ్ళిపోతున్న యమునిలో...

అతనిచుట్టూ ఆవహించిన వెలుగుపొరల మధ్యలో...

స్పష్టంగా ఓ వరాహ రూపం.